క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

నర్సాపూర్: మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. శుక్రవారం భగీరథ పథకం కార్మికులతో కలిసి చౌరస్తాలో ధర్నా చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మికులు బాబయ్య, స్వామి, సురేశ్, సంతోశ్, నర్సింలు, కృష్ణ, లక్ష్మణ్, ప్రవీణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు ప్రభుత్వ పథకాలు

నర్సాపూర్: ప్రభుత్వ పథకాలకు అనర్హులను ఎంపిక చేస్తున్నారని తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ ఆరోపించారు. ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం బీసీబంధు పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా తమను పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించడం విచారకరమన్నారు. బీసీబంధు పథకంలో ఏకపక్షంగా ఎంపిక చేయడం సరికాదని తెలిపారు. అనంతరం ఆంజనేయులుగౌడ్‌తో పాటు ఎంపీపీ జ్యోతి, పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించి కార్యక్రమం పూర్తయిన తర్వాత వదిలిపెట్టారు.

పంట రుణమాఫీ, లోన్ రెన్యువల్‌పై అవగాహన

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామంలోని రైతు వేదికలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు పంట రుణమాఫీ, పంటలోన్ రెన్యువల్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీశ్ మాట్లాడుతూ.. పంట రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందొద్దన్నారు. అలాగే రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి శ్రీలత, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, మాధవారెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల రాజీనామాలు



రాజీనామా చేసిన కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(మెదక్): డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి మద్దతుగా శుక్రవారం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో పార్టీ పట్టణాధ్యక్షుడు యాదగిరి, కౌన్సిలర్ అనిల్‌కుమార్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు మధుగౌడ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సతీశ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి రాకేశ్, యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు భానుచందర్, తదితరులున్నారు.

సర్వే అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

తూప్రాన్: ప్రభుత్వం టీఎస్ ఐఐసీ కోసం సేకరించిన భూములను తిరిగి సర్వే చేయొద్దని మండలంలోని ఘనపూర్ గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. ఘనపూర్ గ్రామ సమీపంలో సుమారు 250 ఎకరాల భూమిని ప్రభుత్వం రైతుల నుంచి టీఎస్ఐఐసీ కోసం సేకరించింది. ఇందుకోసం పరిహారం సైతం చెల్లించింది. అయితే రెవెన్యూ అధికారులు సర్వే చేసేందుకు గ్రామానికి రాగా.. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గతంలో సేకరించిన భూముల్లో తమ భూములు సైతం ఉన్నాయని, పట్టాలున్నా రికార్డుల్లో తమ పేర్లు రావడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాలు కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీంతో అధికారులు సర్వే చేయకుండనే వెనుదిరిగారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు, నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం ఈ నెల 8వ హైదరాబాద్‌లో జరిగే ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ముదిరాజులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంతో పాటు, నార్లాపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ఈ నెల 8వ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ముదిరాజులు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంజా మహేందర్, పంజా బాబు, సత్తయ్య, శ్రీకాంత్, పోచయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మన పథకాలు దేశానికి దిక్సూచి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి అల్పాహారం వడ్డిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జేసీ

శివ్వంపేట(నర్సాపూర్): తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు దేశానికి దిక్సూచిగా ఉన్నాయని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జయింట్ కలెక్టర్ రమేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు మౌలిక వసతుల కల్పన, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ భారతి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంఈఓ బుచ్చనాయక్, సర్పంచ్ బాలమణినరేందర్, ఎంపీటీసీ దశరథ్, ఇంచార్జ్ హెచ్‌ఎం ఇందుమతి, వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని, మూడోసారి సీఎం కేసీఆర్‌నే గెలిపించుకుందామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతోజీగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను జెడ్పీ చైర్‌పర్సన్ హేమలతో కలిసి ప్రారంభించారు. అనంతరం 37 లబ్దిదారులకు 75 గజాల చొప్పున ప్లాట్లను పంపిణీ చేశారు. అంతకుముందు జెడ్పీ నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ భవనం నిర్మాణ పనులు, సీసీ రోడ్లను ప్రారంభించారు. బతుకమ్మ చీరలు, యువతకు క్రీడా పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ సతీశ్, డీటీ శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ నారాయణగౌడ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని శభాష్‌పల్లి గ్రామానికి భాగ్యనగర్ కవర్ పరిశ్రమ యజమాని రాకేశ్ అగర్వాల్ మూడున్నర లక్షలతో ఏర్పాటు చేయించిన వైకుంఠ రథాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే గూడూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించడంతో పాటు బతుకమ్మ చీరలు, క్రీడా పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి, ఎంపీపీ హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, సర్పంచ్ పార్వతీసత్యం, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు ప్లాట్ల పట్టాలను అందిస్తున్న సునీతారెడ్డి, హేమలత

డివిజన్ ఏర్పాటుకు స్పందించని ఎమ్మెల్యే

- రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ నాయకుడు బ్రహ్మం



రిలే దీక్ష చేస్తున్న గ్రామస్తులు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ సాధన కోసం 42 రోజులుగా రిలే దీక్షలు, అందోళనలు చేపడుతున్నా.. అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్పందించడం లేదని, ఎమ్మెల్యే కార్యక్రమాలను కూడా అడ్డుకుంటామని సాధన జేఏసీ నాయకుడు బ్రహ్మం హెచ్చరించారు. శుక్రవారం ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ కోసం చిల్వెర ఐబీ చౌరస్తాలో 42 రోజులుగా ఆందోళనలు చేపడుతున్నా.. ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించక పోవడం దారుణమన్నారు. స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే పట్టించుకోక పోవడంపై ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. అల్లాదుర్గంలో చేపట్టే కార్యక్రమాలు అడ్డుకుంటామని బ్రహ్మం హెచ్చరించారు. రిలే దీక్షలో నర్సమ్మ, భూమమ్మ, రాంచేందర్, దుర్గయ్య, గోపీ, దుర్గాప్రసాద్, మైపాల్, భూమయ్య, దాసయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: వరి సాగు సమగ్ర సస్యరక్షణపై మండలంలోని రామచంద్రపూర్ రైతులకు శుక్రవారం వ్యవసాయ విద్యార్థులు అవగాహన కల్పించారు. కొడిపల్లి మండలం తునికిలో డి. రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ విద్యార్థులు విత్తన శుద్ధి, నారుమడి మొదలు వరిపంట చేతికి వచ్చేవరకు తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణపై వివరించారు. రసాయన వాడకాన్ని పూర్తిగా తగ్గించి, సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్, విద్యార్థులు మౌనిక, భాగ్యలక్ష్మి, భూమిక, శరణ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): వరి పంటను అగ్గితెగులు(మెడవిరుపు) తెగులు ఆశిస్తుందని రైతులు నివారణ చర్యలు పాటించాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహ్మద్‌నగర్, రాయిలాపూర్ గ్రామాలలో వరి పంటను పరిశీలించారు. పలువురు రైతుల పొలాల్లో అగ్గితెగులు గమనించినట్లు చెప్పారు. నివారణ కోసం ట్రైసైక్లోజోల్ 120గ్రాములు, లేదా పికాక్సిస్ట్రోబిన్, ట్రైసైక్లోజోల్ 250ఎంల్ ఎకరాకు స్ప్రే చేసుకోవాలని చెప్పారు. రైతులు ప్రతి రోజు పంటను పరిశీలించాన్నారు. పంటలో చీడ పీడలు, తెగులు కనిపిస్తే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు దివ్యశ్రీ, ఆత్మ ఏటీఎం నరెందర్ రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయండి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని కాంగ్రెస్ గెలుపు కోసం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు దాత్రిక మారుతి, అందే స్వామి, ఎండీ నసీరుద్దీన్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య, బోయిని చంద్రం, కుమ్మరి సిద్ధరాములు, రామావత్ వినోద్, రాజు, ధరావత్ విఠల్, కాకి రాజయ్య, పంజా బాబు, సులేమాన్, కరుణాకర్, ఉపసర్పంచ్ నర్సింలు, గోపాల్, చలిమేటి నరేందర్, సామల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యానారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గవ్వలపల్లిలోని ఎంపీటీసీల కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సత్యనారాయగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, అంజాగౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ.. అధిష్టానం తీసుకునే నిర్ణయం మేరకు కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంగ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, ఆశోక్‌నాయక్, రవిచంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం

కౌడిపల్లి(నర్సాపూర్): బీసీబంధును ఎమ్మెల్యే సొంత గ్రామంలో దరఖాస్తు చేసుకున్న 86 మందికి ఇచ్చి మిగతా గ్రామాల ప్రజలకు రెండు, మూడు ఇచ్చి తీవ్ర అన్యాయం చేశాడని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజిపేట రాజేందర్ విమర్శించారు. శుక్రవారం కౌడిపల్లిలో విలేకరులతో మట్లాడుతూ.. ప్రభుత్వం 15 కుల వృత్తుదారులకు బీసీ బంధు రూ.లక్ష ప్రకటించిందన్నారు. దీనికోసం మండలంలో 1500 మంది అష్టకష్టాలు పడి దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. కౌడిపల్లి మండలంలో 142 మందికి మంజూరు కాగా ఒక్క కౌడిపల్లి గ్రామానికే ఎమ్మెల్యే 86 మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ మండలాధ్యక్షుడు రాకేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సంబరాలు

అల్లాదుర్గం(మెదక్): సమస్యల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మెకు ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ప్రభుత్వం పీఆర్సీతో పాటు ఉద్యోగ భద్రత, ఇతర డిమాండ్లు పరిష్కరించేందుకు హామీ ఇవ్వడంతో శుక్రవారం అల్లాదుర్గంలో టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. సమస్యలు సాధించుకునే వరకు సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు మల్లేశం చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ సభ్యులు సంతోష, శోభ, మంజుల, భారతి, రేణుకా, సైదాబేగం తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం : జెడ్పీ చైర్‌పర్సన్

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో కాళ్లకల్ గ్రామానికి మైనార్టీ భవనం కోసం జెడ్పీ నిధులు రూ. 5 లక్షల ప్రొసీడింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇర్ఫాన్, కాళ్ళకల్ వార్డు సభ్యులు ముస్తాఫా తదితరులు ఉన్నారు.

మెదక్‌లో విగ్రహాల ఆవిష్కరణ



మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మన్ కీర్తి శేషులు సోమలింగం గౌడ్ విగ్రహాన్ని, కోదండ రామాలయం ఎదుట ఏర్పాటు చేసిన కామ్రేడ్ కేవల్ కిషన్ విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జునగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒమర్ నాయకులు కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని 12వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

పెద్దశంకరంపేట(మెదక్): మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో మహిళలకు బతుకమ్మ చీరలతో పాటు ఆయా గ్రామాలకు మంజూరైన క్రీడా సామగ్రిని సర్పంచ్, గ్రామ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళి, తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు నరేశ్, విఠల్‌గౌడ్, శంకర్‌గౌడ్, సూర్యప్రకాశ్, పున్నయ్య, గంగారం, తదితరులున్నారు.

టేక్మాల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టేక్మాల్(మెదక్): రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాద్లూరతండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్, సర్మోనికుంటలో గ్రామపంచాయతీ భవనానికి, బర్రెంకల్ కుంట తాండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్, సంగ్యాతండా పరిధిలోని కడీలబాయి తండాలో ఎస్టీ కమిటీ హాల్ శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రం టేక్మాల్‌లో బతుకమ్మ చీరల పంపిణీ, హౌస్ డ్యామేజెస్ చెక్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటూ కిట్లులను అందించారు. ఇందులో ఎంపీపీ స్వప్నరవి, తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీఓ రియాజొద్దీన్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, సర్పంచ్‌లు,శ్వేతారెడ్డి, సుప్రజా, జ్యోతి, రాజునాయక్, శానుబాయి, సత్యం, సాయిలు, మండలాధ్యక్షుడు వీరప్ప పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రంగాయపల్లిలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ నాగభూషణం, కోనాయపల్లి(పీటీ)లో తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ ప్రభావతి, కూచారంలో సర్పంచ్ నరేందర్‌రెడ్డి, కాళ్ళకల్‌లో ఎంపీటీసీ లావణ్య, నాయకుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని జాజితండాలో బతుకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ చేసిన వారిలో సర్పంచ్ రమేశ్, అంగన్‌వాడీ టీచర్ సునీత పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో బతుకమ్మ చీరలు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



టేక్మాల్‌లో చీరలు పంపిణీ చేస్తున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

ఓటు హక్కును వినియోగించుకోవాలి



నర్సాపూర్: మాక్ పోలింగ్‌లో విద్యార్థులు, ప్రిన్సిపాల్, లెక్చరర్లు



మాక్ పోలింగ్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న విద్యార్థినులు

నర్సాపూర్: ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్ సూచించారు. శుక్రవారం కాలేజీ విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. లెక్చరర్లు ప్రణీత్, రాజేశ్వర్, జ్యోత్స్న, శ్రీహరి, మాధవి, స్నేహ, పాండునాయక్, నాగరాజు, రమాదేవి, అత్రిక్ ఫాతిమా, జానకి, నజీమా పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని గీతా జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఓటు ఎంతో విలువైనదని కళాశాల ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంటర్ విద్య ఎలక్ట్రోల్ కమిటీ సభ్యులు శశిధర్ అన్నారు. చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ హరిప్రసాద్ నాయుడు, లెక్చరర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

కష్టపడి.. కొలువు కొట్టారు



సముద్రాల ఉష



గౌండ్ల ప్రవీణ్‌గౌడ్



హేమ శృతి

నర్సాపూర్ రూరల్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన సముద్రాల ఉష గ్రామం నుంచి తొలి మహిళా సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక అయింది. ఆమె ఆమె తండ్రి వెల్దుర్తి రెవెన్యూ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఉచిత కోచింగ్ తీసుకొని కానిస్టేబుల్‌గా ఎంపిక అ యిది.అలాగే తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన గౌండ్ల ప్రవీణ్‌గౌడ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ప్రవీణ్ తండ్రి చిన్నతనంలోని మృతి చెందగా, తల్లి సుగుణ కూలి పనులు చేస్తూ కొడుకును చదివించింది.

తాత స్ఫూర్తితో..

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తాతయ్య అందించిన స్ఫూర్తితో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినట్లు మండల కేంద్రానికి చెందిన హేమ శృతి తెలిపారు. హేమ నర్సింలు - లక్ష్మిలకు ముగ్గురు కూతుర్లు. శృతి బీటెక్ పూర్తిచేసి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది.

సంక్షిప్త వార్తలు

◆ సీనియర్ సిటిజన్స్ మండలాధ్యక్షుడిగా నాగరాజు

చేగుంట(తూప్రాన్): తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మండలాధ్యక్షుడిగా వరగంటి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేగుంట విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆనందయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్, సహాయ కార్యదర్శిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా మాణిక్యం, కోశాధికారిగా మహిపాల్‌రెడ్డి, ఈసీ మెంబర్లుగా కరణం నర్సింలు, వారాల యాదగిరిని ఎన్నుకున్నారు.

◆ ప్రభాకర్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

చేగుంట(తూప్రాన్): దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో బీఆర్ఎస్ ప్రచారం కోసం కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, తానీషా, వేణుగోపాలశర్మ, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

◆ బీఆర్ఎస్‌లో చేరికలు

నిజాంపేట(మెదక్): మండలంలోని జెడ్ చెరువు తండాకు చెందిన పలువురు యువకులు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్ చరువు తండా సర్పంచ్ అనిల్, ఇతర యువకులు పాల్గొన్నారు.

◆ 'మైనంపల్లి' పర్యటన

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని లక్ష్మీ నగర్‌లోని ఎస్ఆర్ గార్డెన్‌లో శనివారం 11.30 గంటలకు జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రావు వస్తున్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్ఎస్ఓ సభ్యులు హాజరు కావాలని రోహిత్ కోరారు.

◆ సమస్యలను పరిష్కరించాలని రాస్తారోకో

అల్లాదుర్గం(మెదక్): సమస్యల సాధన కోసం ఆశా వర్కర్లు శుక్రవారం అల్లాదుర్గం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం నాయకులు రేణుకా, కనకదుర్గ, లక్ష్మి, పాతిమా, సుజాత, శోభ, స్వరూప, కవిత, శాంత, నిర్మల, సుశీల, ఎల్లమ్మ తదితరులు

కౌడిపల్లి(నర్సాపూర్): జాతీయ రహదారిపై కౌడిపల్లి, కొల్చారం, చిలిప్‌చెడ్ మండలాల ఆశవర్కర్లు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు , ఆశవర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి నర్సమ్మ, వసంత, శ్యామల, కవిత, రాములమ్మ, జ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో ఆశా సిబ్బంది తూప్రాన్ - నర్సాపూర్ హైవేపై రాస్తారోకో చేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేసిన రాస్తారోకోకు కాంగ్రెస్ ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, శివకుమార్, ప్రసాద్‌గౌడ్ మద్దతు తెలిపారు.

◆ సంతాపం



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట గ్రామానికి చెందిన విశ్రాంత తెలుగు పండితుడు మేడిపల్లి విశ్వనాథ శర్మ మృతిపై పీఆర్టీయూ శాఖ తరఫున మండల అధ్యక్షుడు హరిరంజనశర్మ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు పండితులుగా కొన్ని దశాబ్దాల పాటు సేవలందించి హస్త సాముద్రిక, జ్యోతిష్య రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శించారని ఆయన సేవలను కొనియాడారు.

◆ రోడ్డు విస్తరణతో తీరనున్న ఇబ్బందులు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డు విస్తరణతో ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయని ఎదుల్లాపూర్ సర్పంచ్ కీర్తన అన్నారు. శుక్రవారం ఎదుల్లాపూర్‌లో పల్లెప్రకృతివనంతో పాటు పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కేహెచ్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ హన్మంత్‌రావ్, ఉప సర్పంచ్ పాండురంగం, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

◆ ఆర్థికసాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన భాస్కర్‌గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా పరామర్శించి రూ. 5 వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు.